ప్రజాశక్తి
గురువారం 9 మే 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పొదిలి సరిహద్దుల్లో మంగళవారం రాత్రి గాలివానకు నేలకొరిగిన తమలపాకు తోట

# గాలివాన బీభత్సం

- మార్కాపురంలో పిడుగుపాటుకు వంద గొర్రెలు మృతి
- పొదిలిలో తమలపాకు తోటలు ధ్వంసం
- 30 ఎకరాల్లో పంట నష్టం

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్, పొదిలి**

**జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి గాలివాన భీభత్సం సృష్టించాయి. మార్కాపురంలో పిడుగుపాటుకు గుర్రై వంద గొర్రెలు మృతి చెందాయి. పొదిలిలో ఈదురుగాలులకు 30 ఎకరాల్లో తమలపాకుల తోటలు ధ్వంసమయ్యాయి.**

పిడుగుపాటుకు వంద గొర్రెలు మతి చెందిన ఘటన మార్కాపురం మండలంలోని మాల్యవంతునిపాడులో మంగళవారం అర్ధ రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన

మృతిచెందిన గొర్రెలు

పశుపోషకులు కాయకాకుల తిరుపతయ్య, మాదాల నరసయ్య, గంగుల శేఖర్, మాదాల పుల్లయ్యకు చెందిన జీవాలు ప్రతిరోజూ లాగే మేతకు వెళ్లి మంగళవారం సాయంత్రానికి మేకల దొడ్డిలో చేరుకున్నాయి. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో జీవాలన్నింటినీ షెడ్డులో తరలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో గొర్రెలు మత్యువాత పడ్డాయి. ప్రకతి ప్రకోపానికి ఒకేసారి వంద గొర్రెలు ▶ 2లో

# చివరి దశకు ఎన్నికల పర్వం

- ప్రచారం మరో రెండు రోజులే..
- సుడిగాలి పర్యటనల్లో అభ్యర్థులు

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

ఎన్నికలు తుదిదశకు చేరుకుంటున్నాయి. పోలింగ్ సమయం రానే వస్తోంది. ప్రచారానికి కూడా మరో రెండు రోజులే ఉంది. 11వ తేదీ సాయంత్రం అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిలిపేయాల్సి ఉంది. మైకులు ఆగిపోతాయి. కేవలం సాదా సీదాగానే ఓటర్లను కలుసుకుంటారు. సభలు, సమావేశాలకు అనుమతి ఉండదు. ఇప్పటికే అన్నిపార్టీల అధినేతలు జిల్లాలో ప్రచారం నిర్వహించారు. బుధవారం నాడు అభ్యర్థులు గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అన్ని గ్రామాలూ తిరిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కడైనా వెనుక బాటు ఉంటే వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అభ్యర్థులు ఒకవైపు తిరుగుతుంటే వారి కుటుంబీకులు మరోవైపు తిరుగుతున్నారు. ఎవరో ఒకరు వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. నియోజకవర్గాల్లో ప్రచారం హోరెత్తుతోంది.

కారుమంచిలో ఎన్నికల ప్రచారంలో మంత్రి సురేష్

ఎన్నికల వాతావరణం పూర్తిగా వేడెక్కింది. వ్యూహాలు నడుస్తున్నాయి. రాత్రుల పూట సాగే భేటీలు కీలకంగా మారాయి. ఒక్క ఓటు కూడా చాలా కీలకం అన్నట్లుగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంటు అభ్యర్థులూ వారి ప్రణాళికల్లో వారున్నారు. అసెంబ్లీ అభ్యర్థులకు కావాల్సినవి సమకూర్చే పనిలో ఉన్నారు. ఒక వైపు ప్రచారం సాగుతుండగా.. మరో వైపు పంపిణీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఒంగోలులో ఇరువురూ 50 శాతం పైగానే పంపిణీ పూర్తిచేశారని సమాచారం. మిగతా నియోజకవర్గాల్లోనూ మొదలయ్యాయి. ఓటర్లకు యథేచ్ఛగా నోట్లు పంపిణీ చేస్తున్నారు. పాలకపక్ష అభ్యర్థులే పంపిణీల్లో ముందున్నారు. గెలుపుపై ధీమా కనిపించకనేనన్న చర్చ కూడా సాగుతోంది. ఇప్పటివరకూ సాగిన ప్రచారం ఒకెత్తయితే ఇప్పుడు పంపిణీలు కీలకపరిణామంగా భావిస్తున్నారు. నువ్వానేనా అన్నట్లుగా ఉన్న నియోజకవర్గాల్లో 2 లక్షల ఓటర్లకు ఇరువురూ డబ్బులు ఇవ్వాలనే ఆలోచనకు వచ్చారు. అదే పని ఇప్పుడు చేస్తున్నారు. ప్రలోభాల పర్వం సాగుతోంది. పోస్టల్ బ్యాలెట్లు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. ఎన్నికలు చివరి దశకు వచ్చే సరికి డబ్బు పాత్ర ప్రదానం చేశారు. అధికారులు కూడా ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. నిఘా వ్యవస్థలు నిద్రపోతున్నాయి. యథేచ్ఛగా డబ్బులు పంచుతుంటే పట్టించుకోవడం లేదు. పరిశీలకులు పడకేశారు. గెస్టుహౌస్‌లకే పరిమితమయ్యారనే విమర్శలూ వినిపిస్తున్నాయి.

ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి విజేష్‌రాజ్

# ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

## కాంగ్రెస్ అభ్యర్థి విజేష్‌రాజ్

**ప్రజాశక్తి-చీమకుర్తి**

రాష్ట్ర అభివృద్ధి కోసం ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్, సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు కోరారు. బుధవారం రాత్రి స్థానిక అంబేద్కర్ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రా నికి ద్రోహం చేసిన బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని కోరారు. కార్యక్రమంలో విజేష్‌రాజు సతీమణి మనీషా, సిపిఎం నాయకులు బి.ఓబులేషు, టి.రామారావు, పులి ఓబులరెడ్డి పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా..

- టిడిపి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి హామీ
- ఇంటింటికీ రవికుమార్ కుటుంబం ప్రచారం
- నాలుగు సార్లు గెలిచినా ప్రతిష్టాత్మకంగానే తీసుకున్న వైనం

**ప్రజాశక్తి-అద్దంకి**

గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని, నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలూ ఇస్తామని టిడిపి కూటమి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని పలు చోట్ల ఆయన ప్రచారం నిర్వహించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఐదోసారి అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నారు. నాలుగుసార్లు గెలిచాం కదా.! అనే భావనతో ఈ ఎన్నికలను ఆయన అంత తేలిగ్గా ఏమీ తీసుకోలేదు. గెలుపు ఎటూ తనదేనన్న అహంలోనూ లేరు.

ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్

ప్రత్యర్థి ఎవరున్నా తన గెలుపుకోసం చేయాల్సినదంతా చేసుకుంటూ ముందుకు పోతున్నారు. మరోవైపు దర్శిలోనూ తన సోదరుడు కుమార్తె గొట్టిపాటి లక్ష్మిని బరిలోకి దింపి ఆమె గెలుపు కోసం తనవంతు పాత్ర పోషిస్తున్నారు. ఇక రవికుమార్ మొదట మార్టూరు నుంచి గెలిచిన సంగతి తెలిసిందే.. అద్దంకిలో ఇప్పటికే మూడుసార్లు వరుసగా గెలిచిన ఆయన నాలుగోసారి బరిలోకి దిగారు. ఇప్పటి వరకూ నియోజవర్గంలో ఆయన అన్ని గ్రామాలూ తిరిగారు. ఇంటింటికీ వెళ్లారు. ఆయనతో పాటు ఆయన సతీమణి ఝాన్సీ, కుమారుడు హర్షవర్ధన్, సోదరుడి కుమారుడు కమల్‌కిషోర్ తదితరులు గ్రామాల్లో పర్యటించారు. తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మళ్లీ గొట్టిపాటి ▶ 2లో

మహిళలతో గొట్టిపాటి రవికుమార్

# వన్‌టౌన్ సిఐ లక్ష్మణ్‌పై బదిలీ వేటు

## ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల సంఘం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒంగోలు వన్‌టౌన్ సీఐ ఎం లక్ష్మణ్‌పై బదిలీ వేటు పడింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలు పరిశీలిస్తే.. ఒంగోలు సుజాతనగర్‌లో ఇటీవల జరిగిన ఘటన, అనంతరం రిమ్స్‌లో జరిగిన వాగ్వాదంపై ఓ పార్టీకి సిఐ లక్ష్మణ్ అనుకూలంగా వ్యవహరించారని టిడిపి నేతలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ ఫిర్యాదు చేశారు. జరిగిన ఘటనపై పూర్వాపరాలు పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం వన్ టౌన్ సిఐ ఎం.లక్ష్మణ్‌పై బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో అల్తాఫ్ హుస్సేన్ నియమించినట్లు సమాచారం.

## ఎస్ఐ నాగశివారెడ్డి సస్పెన్షన్

**బాపట్ల జిల్లా:** తన దురుసు ప్రవర్తనతో వివాదాస్పదునిగా పేరుపడిన ఎస్ఐ నాగశివారెడ్డిని సస్పెండ్ చేస్తూ.. ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులిచ్చారు. గతంలో నాగశివారెడ్డి బల్లికురవ ఎస్ఐగా పనిచేస్తూ అక్కడ ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో ఏకపక్షంగా వ్యవహరించి టిడిపికి చెందిన వారిపై కేసులు పెట్టారు. అక్కడి బంకులో ఉన్న వృద్ధుడిని కొట్టి గాయపరిచారు. ఎన్నికల కోడ్ వచ్చిన అనంతరం వైసిపికి చెందిన నేతలతో పోలీస్‌స్టేషన్‌లో సత్కారం పొందారు. ఈ ఆరోపణలపై జిల్లా ఎస్‌పి వకుల్‌జిందాల్ తన కార్యాలయానికి పిలిపించి సంజాయిషీ అడిగారు. ఎస్ఐకు చార్జ్ మెమో, షోకాజ్ నోటీస్ ఇచ్చారు. బల్లికురవ నుంచి బదిలీ చేసి పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్టు విధులు కేటాయించారు. నామినేషన్ల సమయంలో ఎస్ఐ నాగశివారెడ్డిని పర్చూరు ఎమ్మార్వో కార్యాలయం మెయిన్ గేట్ వద్ద డ్యూటీ వేశారు. ఈ సందర్భంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో అక్కడికి వచ్చిన టిడిపి కార్యకర్తలను అసభ్యకర పదజాలంతో ఎస్ఐ దూషించారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఏలూరి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఈ విషయంపై ఎస్ఐకి మరోసారి షోకాజ్ నోటీస్ జారీ చేసి.. సదరు ఘటనపై ప్రత్యేక విచారణ అధికారిగా బాపట్ల డీఎస్పీ సిహెచ్. మురళీ కృష్ణని నియమించారు. విచారణ అనంతరం గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఎస్ఐ నాగశివారెడ్డిని సస్పెండ్ చేశారు.

## గాలివాన బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

మృతిచెందడంతో వాటితోనే జీవనం సాగిస్తున్న పశు పోషకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీటి విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు.

**తమలపాకు తోటలు ధ్వంసం**

గాలివాన బీభత్సానికి తమలపాకు తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మండలంలోని కాటూరివారిపాలెం రైతులు కౌలు తీసుకొని తమలపాకులు సాగు చేస్తున్నారు. ప్రకతి వైపరీత్యానికి చేతికొచ్చిన తమలపాకు తోటలు పూర్తిగా పడిపోయాయి. ఎకరాకు సుమారు రూ.7లక్షల పెట్టుబడితో నాలుగు ఎకరాల పంట మొక్క దశలో ఉండగా గాలి వాన బీభత్సంతో పడిపోయింది. మరో రెండు ఎకరాల్లో రెండేళ్ల కాపుకు వచ్చిన పంట నేలకొరిగింది. ఇది మరో ఏడాది పాటు కాపు రావాల్సి ఉండగా అది కూడా పూర్తిగా పడిపోయింది. 12 మంది రైతులు ఎకరాకు రూ.30వేలు కౌలుకు తీసుకొని ఆరు ఎకరాల పంట సాగు చేస్తున్నారు. పంట సాగు చేసేందుకే రెండు, మూడు సార్లు దుక్కి దున్ని గుళికలు వేసి ముందుగా అవిసెలు సాగు చేశారు. తరువాత పొన్నూరు నుంచి తమలపాకు తీగలు తెచ్చి నాటుతారు. వెయ్యి ముక్క రూ.1500కు పొన్నూరులో కొనుగోలు చేశారు. తెచ్చుకుని నాటుకున్న రైతులు రెండేళ్ల తర్వాత మంచి పంట వచ్చిందని ఆశించారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ గాలి వాన బీభత్సానికి మొత్తం ఆరు ఎకరాల పంట నష్టపోయారు. గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల సుబ్బారావు, వీరగంధం నరసింహారావు, గంగుల ఏడుకొండ లు, ముండ్లమూరి సుబ్బారావు, పాలగిరి కష్ణయ్య, వీరిశెట్టి వెంకటేశ్వర్లు, దంటు భాస్కరరావు, చిగురుపాటి హరిబాబు, పయ్యావుల వెంకటేశ్వర్లు, గజ్జలకొండ రమేష్, గజ్జలకొండ సుబ్బారావు సుమారు రూ.30 లక్షలపైన నష్టపోయారు.

## పొగాకు కిలో అత్యధిక ధర రూ.300

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి బుధవారం మండలంలోని గురవారెడ్డిపాలెం గ్రామ రైతులు 1,030 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 929 బేళ్లను కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 101 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర 300 రూపాయలు పలుకగా అత్యల్ప ధర 205 రూపాయలు పలికింది. సరాసరి రూ.266.13 పలికింది.

## గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా..

(మొదటిపేజీ తరువాయి)

రవికుమార్‌కు ఓటు వేయాలని కోరారు. వైసిపి గాలిలోనే ఆయన గత ఎన్నికల్లో సునాయాసంగా గెలిచారని, ఇప్పుడు గెలుపు నల్లేరుపై నడకేనంటున్నారు. ఎన్నికలను గొట్టిపాటి రవికుమార్ గతం కన్నా ఎక్కువ సీరియస్‌గా తీసుకున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రచారం మొదలు ఇతర విషయాల్లో ఎక్కడా వెనుకబాటు లేకుండా ముందుకు సాగుతున్నారు. అధికారంలోకి రాగానే పింఛన్ రూ.నాలుగు వేలు ఇస్తామని వృద్ధుల వద్దకు వెళ్లినప్పుడు చెబుతున్నారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గొట్టిపాటి కుటుంబం నుంచీ ఇంటింటికీ తిరిగారు. అన్ని రకాల సమస్యలనూ స్వీకరిస్తున్నారు.

అధికారంలోకి రాగానే అన్ని పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నారు. అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలన్నది ప్రధాన డిమాండ్‌గా ముందుకు వచ్చింది. అద్దంకి పట్టణానికి తాగునీటి పథకాన్ని చేపట్టి పూర్తిచేయడం మరో హామీగా చెబుతున్నారు. కోరిశపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడం, భవనాశి చెరువు ఆధునీకరణ, సాగర్‌నీరు చివరిభూములకు అందించడం వంటివి గొట్టిపాటి రవికుమార్ ఎజెండాలో ఉన్నాయి. రహదారులు, తాగునీటి సమస్యలు, మౌళిక సదుపాయాలు ఇలా అనేక సమస్యలపై ఆయన ఎక్కడికక్కడే ప్రజలకు హామీలు ఇస్తున్నారు.

**రాచపూడిలో ఎన్నికల ప్రచారం**

కోరిశపాడు మండలంలోని రాచపూడి గ్రామంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ కీలకం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఎన్నికల అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు, సమగ్ర పర్యవేక్షణ కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన ప్రకాశం భవనం నుంచి అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, ఏఆర్‌ఒలు, ఎంపిడిఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక పరిస్థితులు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి వసతులు వంటి అంశాలపై ఆయన ఆరాతీసి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించేలా బారికేడ్లు, లైటింగ్, మైక్ సిస్టమ్, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయపడేలా హెల్ప్ డెస్క్, వైద్యశిబిరం, తాగునీరు, వాహనాలకు పార్కింగ్ సదుపాయం వంటి విషయాలలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఇటుకలు, కర్రలు, భవన నిర్మాణాలకు వినియోగించే ఎలాంటి సామగ్రి లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రం, పరిసరాలు మొత్తం కవర్ అయ్యేలా సిసి టివిలు ఏర్పాటు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఎన్నికల ప్రచారం పూర్తయిన తరువాత స్థానికేతరులెవరూ ఆయా ప్రాంతాలలో ఉండకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సత్వరమే సమాచారం పంచుకునేలా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పనిచేసే సిబ్బంది అందరితో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్‌ఒ ఆర్ శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసిపికి ఓటు వేయాలి: శచీదేవి

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

ఓట్లు అర్థిస్తున్న శచీదేవి

ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపికి ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె 35వ డివిజన్ సుందర్‌నగర్, గుప్తాస్ గార్డెన్ టవర్స్ ప్రాంతంలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించి పనిచేసే వ్యక్తి అని గుర్తు చేశారు. ఆమె వెంట కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర్ శాండిల్యా, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దద్దాలను గెలిపించండి

**ప్రజాశక్తి-కనిగిరి**

రాష్ట్రంలో నవరత్న పథకాలతో నవశకం పూరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనకు మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అండగా నిలవాలని, కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం కనిగిరి వైసిపి కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకుల సమావేశం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడ్డాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారం లోకి వస్తే ప్రతి పేదవానికి మరింత మేలు జరుగుతుందని అన్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు.

**CHANGE OF NAME**

I, **UMA MAHISWARI** wife of No: **2604164X**, Rank: **Hav**, Name: **CHINNAM SRIHARI BABU** presently residing at Mittapalem Village, Muppavaram - PO, Kondapi-PS & Teh, Prakasam District, Andhra Pradesh-523273. have changed my Name from **UMA MAHISWARI to CHINNAM UMAMAHESWARI** vide affidavit dated 07-05-2024 before public Notary, Ongole.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE**
**A.R.C. No.16 /2017**

**Between:-**
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Kandukur Branch,
Rep. By it's Zonal Legal Office,
**.....Disputant**
**And**
Nuthalapati Punnaiah & Others
**....Opponents**

**Notice to Opponents 1 & 2**

1. Nuthalapati Punnaiah, S/o Brahmaiah, aged about 40 years, Occ: LIC Agent & Running Meeseva Centre, R/O D.No.2-13, Chirukurapadu (po), zarugumalli (md), Prakasam (dist). **(Opponent-1)**
2. Pulivarthi Veeraiah, S/O Venkata Subbaiah, aged about 37 years, Occ: Aqua Business, R/O D.No.2-517, Jammulapalem (po), Tangutur (md), Prakasam (dist). **(Opponent-2)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 17-05-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 17-05-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

**(By order of the Honourable Deputy Registrar)**
**Hearing Date: 17-05-2024**
**M/S KAPIL CHITS KOSTA PVT LTD, Rep. Zonal legal officer.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE**
**A.R.C. No.66 /2022**

**Between:-**
Kapil Chits (Kosta) Pvt. Ltd,
ONGOLE-2 Branch,
Rep. By it's Zonal Legal Office,
**.....Disputant**
**And**
Gunupati Bala Rami Reddy & Others
**....Opponents**

**Notice to Opponents 1 to 3**

1.Gunupati Bala Rami Reddy s/o Rosi Reddy,Aged About:45 Years,Occ:- R/o:D.no:5-327/A, Alluri Sitharama Raju Street, Ongole.Prakasam(dt). **(Opponent-1)**
2.Devarajugattu Venkata Kishore, S/o Moulali,Aged about:33 Years, Occ:Kapil Chits.A.O,Kapil Chits Kosta Pvt.Ltd, near Church Center, Ongole-2 Branch,Ongole. Prakasam(dt). **(Opponent-2)**
3.Naikawadi Pavan Kumar, S/o:Manaiah, Aged about:35Years, Occ:Kapil Chits B.M, Kapil Chits Kosta Pvt.Ltd, Near Church Center ,Ongole-2 Branch,Ongole. Prakasam(dt). **(Opponent-3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 17-05-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 17-05-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

**(By order of the Honourable Deputy Registrar)**
**Hearing Date: 17-05-2024**
**M/S KAPIL CHITS KOSTA PVT LTD, Rep. Zonal legal officer.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE**
**A.R.C. No.13 /2019**

**Between:-**
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Kandukur Branch,
Rep. By it's Zonal Legal Office,
**.....Disputant**
**And**
Jaganadham Chandra Kala & Others
**....Opponents**

**Notice to Opponents 1 to 4**

1.Jaganadham Chandra Kala, D/o Subba Rayudu, Aged About: 20 Years, Occ: House wife R/o: D.No: 8/456, Goodsshed Road, Sree Nagar Colony, Sullur Peta, S.P.S.R. Nellore (Dt). **(Opponent-1)**
2.Meda Kodanda Sai, S/o Venkateswarlu, Aged About: 24 Years, Occ: Prohibition and exice conistable at Kandukur, R/o: D.No: 7-12, Vidya Nagar(vil), Devangapuri (post), Chirala (md), Prakasam (Dt). **(Opponent-2)**
3.Yeddula Baranabas, S/o James, Aged About: 46 Years, Occ: Prohibition and exice conistable at Kandukur, R/o: D.No: 23-32-2, Near Prohibision Exices Station, Indira Nagar, Addanki (Md), Prakasam (Dt). **(Opponent-3)**
4.Devarakonda Subba Rao, S/o Hanumanthu, Aged About : 45 Years, Occ: Prohibition and exicise conistable at kandukur R/o: D.No: 1-85A, Sundar Nagar, behind Sivarami Reddy, Hospital, Singarayakonda (md), Prakasam (Dt). **(Opponent-4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 17-05-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 17-05-2024 at 10-30 A.M. in person , failing which the matter will be decided in your absence.

**(By order of the Honourable Deputy Registrar )**
**Hearing Date: 17-05-2024**
**M/S KAPIL CHITS KOSTA PVT LTD, Rep. Zonal legal officer.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE**
**A.R.C. No.05 /2015**

**Between:-**
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Kandukur Branch,
Rep. By it's Zonal Legal Office,
**.....Disputant**
**And**
Annaluri Venkata Padmaja & Others
**....Opponents**

**Notice to Opponents 1 to 4**

1)Annaluri Venkata Padmaja, W/0 Venkateswara Rao, Aged about 39 years, Occ:House Wife, R/0 D.No:22-2-18, Sai Nagar, Kandukur, Prakasam (dist). **(Opponent-1)**
2)Annaluri Venkateswara Rao, S/0 Subbarayudu, Aged about 47 years, Occ:S.A,ZP High School, Woollapalem, R/0 D.No:22-2-18, Sai Nagar, Kandukur, Prakasam (dist). **(Opponent-2)**
3)Shaik Abdul Kareem, S/0 Abdul Khadar, Aged about 47 years, Occ:S.A (Mat), Z.P High School, Woollapalem, R/0 D.No;1-157/A, Peddapavani (vi), Kondapuram (md), Prakasam (dist). **(Opponent-3)**
4)Thammaluri Nagesh Babu, S/O Musalaiah, Aged about 40 years, Occ:S.A, Z.P.High School, Woollapalem, R/O D.No:2-170/2, Nuthalapadu (vi), Parchuru (md), Prakasam (dist). **(Opponent-4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 17-05-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on 17-05-2024 at 10-30 A.M. in person, failing which the matter will be decided in your absence.

**(By order of the Honourable Deputy Registrar )**
**Hearing Date: 17-05-2024**
**M/S KAPIL CHITS KOSTA PVT LTD, Rep. Zonal legal officer.**

# ఫొటోగ్రాఫర్‌పై నాయకుల దౌర్జన్యం

## స్థలం ఖాళీ చేయడం లేదన్న అక్కసుతో స్టూడియోకు అడ్డుగా రాత్రికి రాత్రి బంకు

**ప్రజాశక్తి-మార్టూరు రూరల్**

మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటు వేయండి అని ప్రచారంలో ముఖ్యమంత్రి ఊదరగొడుతున్నప్పటికీ అధికార పార్టీకి చెందిన కొందరు గ్రామ నాయకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తన ఫొటో స్టూడియో ఉన్న స్థలాన్ని ఆక్రమించడానికి రాత్రికి రాత్రి దౌర్జన్యంగా బంకుపెట్టి ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ సవాల్ విసిరారని, వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడం దారుణమని ఓ బాధితుడు బుధవారం మీడియాను ఆశ్రయించాడు. కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్థానిక ఎంపిడిఓకు, అధికారులకు ఫిర్యాదు చేసినా తన సమస్యను ఎవరూ పరిష్కరించడం లేదని వాపోయాడు. బాధితుడి కథనం ప్రకారం.. మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన గండారం రంగాచారి గత 30 సంవత్సరాలుగా తన భార్య విజయతో కలిసి గ్రామంలో ఫొటో స్టూడియో నిర్వహించుకుంటున్నాడు. ఈ క్రమంలో గ్రామానికే చెందిన కొంత మంది అధికారపార్టీకి చెందిన నాయకుల కన్ను రంగాచారి స్థలం మీద పడింది. బాధితుడి సోదరుని అడ్డం పెట్టుకొని రంగాచారికి చెందిన పట్టా భూమిని కాజేయాలనే దుర్బుద్ధితో రాత్రికి రాత్రి ఫొటో స్టూడియో ముందు దౌర్జన్యంగా బంకు తెచ్చి పెట్టడంతో ఏమి చేయాలో పాలుపోక జిల్లాలోని అధికారులకు రంగాచారి ఫిర్యాదు చేశాడు. దీంతో మండల పరిధిలోని అధికారులు ఆ స్థలంలో బంకు లేదని, కేవలం చెత్త మాత్రమే ఉందని, దానిని తొలగించినట్లు పై అధికారులకు, ద్రోణాదులలో ఉన్న రంగాచారికి ఎంపిడిఓ కార్యాలయం నుంచి మెసేజ్‌లు పంపుతున్నారు. దీంతో అవాక్కయిన రంగాచారి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేవని మీడియా ముందు వాపోయాడు. తనకు జరిగిన అన్యాయానికి ముఖ్యమంత్రి పరిష్కారం చూపాలని అభ్యర్థిస్తున్నాడు. ముఖ్యమంత్రి దాకా తన సమస్య చేరేలా కరపత్రం అచ్చు వేయించి పంచుతున్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు స్పందించి తన ఫొటో స్టూడియో ముందు అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా పెట్టిన బంకును తొలగించాలని రంగాచారి కోరుతున్నారు.

రంగాచారి ఫొటో స్టూడియో, స్టూడియోకు అడ్డుగా పెట్టిన బంకు (ఇన్‌సెట్‌లో) బాధితుడు గండారం రంగాచారి

# రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

మండలంలోని గొబ్బూరు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. అందిన వివరాల ప్రకారం.. మార్కాపురం పట్టణానికి చెందిన పోగుటూరి రామకృష్ణ(33), దూదేకుల సిద్దయ్య(31) గుంటూరు నుంచి మార్కాపురం మోటారు సైకిలుపై వస్తుండగా బుధవారం తెల్లవారుజామున పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. ఈ మేరకు పెద్దారవీడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతిచెందిన రామకృష్ణ, సిద్ధయ్య

# టీడీపీలో చేరిక

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్ గృహంలో బుధవారం మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన 15 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల రామాంజనేయులు, దాసరి రమేష్ పాల్గొన్నారు.

**చీమలమర్రి నుంచి..**

చీమకుర్తి మండలం చీమలమర్రి గ్రామం నుంచి వైసీపీ నాయకులు జడా సుగుణరావు, మాగులూరి జయరాజు, జడా యోహాను, జడా చిన్నయాకోబు, అత్యాల రామయ్య, మాగులూరి వెలుగొండయ్య, జడా యేలియా, అజయ్ ఫిలిప్ కుమార్, నితిన్ కుమార్ తదితరులు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో యడ్లపల్లి రామబ్రహ్మం, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ యేసేబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి..

## వేటపాలెంలో ఇండియా వేదిక నాయకుల ప్రచారం

**ప్రజాశక్తి-వేటపాలెం**

చీరాల అసెంబ్లీ, బాపట్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆమంచి కృష్ణమోహన్, జెడి శీలంలను ప్రజలు అందరూ ఓట్లు వేసి గెలిపించాలని ఇండియా వేదిక నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, పలు ప్రధాన కూడళ్లలో సిపిఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. జరగనున్న ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్‌కు, బాపట్ల పార్లమెంటు అభ్యర్థి జెడి శీలంకు హస్తం గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు పులిపాటి బాబురావు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో చీరాల సిపిఎం నాయకులు ఎన్ బాబురావు, పి కొండయ్య, జయరాజ్, సిపిఐ నాయకులు శామ్యూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్, జూలియన్, దేటా జోసఫ్, దేవరపల్లి బాబురావు, బుజ్జి పాల్గొన్నారు.

ప్రచారంలో ఇండియా వేదిక నాయకులు

# తెలుగుదేశంలో చేరిక

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం మండలంలోని పాత గోళ్లవిడిపి ఎస్సీ పాలేనికి చెందిన ఎనిబెర ఓబులు, కోట్ల మోషయ్య, సంగటి పెద్ద చక్రయ్య, జేమ్స్, ఎనిబెర యాకోబు, బాబు బుధవారం యర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే త్రిపురాంతకం మండలంలోని లేళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు జిల్లెల గణేష్‌రెడ్డితో పాటు దిద్దెల నాగిరెడ్డి టిడిపిలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీలో తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంటో టిడిపి నాయకులు ఒంగోలు ఆదిరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న జయశీలరావు

# పట్టుదలతో లక్ష్యాలను అధిగమించాలి: జయశీలరావు

**ప్రజాశక్తి-చీరాల**

నిరంతర సాధన వ్యక్తులను విజయతీరాలకు చేరుస్తుందని అందుకు అనునిత్యం తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అన్నారు. సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించి మెయిన్స్‌కు అర్హత పొందిన 40 మందికి జరుగుతున్న శిక్షణ తరగతులలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సహకారంతో 'ఆంధ్రప్రదేశ్ సామాజిక సాంస్కృతిక చరిత్ర' (విజ్ఞాన సర్వస్వం) ఏపిపిఎస్‌సి గ్రూప్-2, గ్రూప్1 ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని శిక్షణార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ నిరంతర శ్రమ, పట్టుదల తాము అనుకున్న విజయ తీరాలకు చేరుస్తుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారిలో కొంతమంది అయినా ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ రావు, రమేష్ బాబు, జి మంజుల, పార్వతి, సుమ, ఎన్ బాబురావు, చిన్న పాపా పాల్గొన్నారు.

ప్రచారంలో జేడీ శీలం

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

## ఎంపీ అభ్యర్థి జెడి శీలం

**ప్రజాశక్తి-చీరాల**

ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ కంపెనీలకు దారా దత్తం చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడి శీలం అన్నారు.బుధవారం పట్టణంలో ప్రచారం కార్యక్రమంను నిర్వహించారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూదరన్ చర్చ్,గడియార స్థంభం సెంటర్,మన ప్రధాన కోణంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి, రాష్ట్రం లో వైసీపీ ఇతర పార్టీలు కలిసి పోటీలో ఉన్న కూటమి వలన దళిత, బడుగు బలహీన వర్గాలకు, ముస్లిం మైనారిటీ లకు వరిగింది ఏమి లేదన్నారు. చీరాల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ను ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కష్ణమోహన్ ను ఎంపీ అభ్యర్థిగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిపాటి బాబురావు, దేవరపల్లి బాబు రావు, విజయ్ కుమార్,అలీం సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు,పీ కొండయ్య,నారాపరెడ్డి వసంతరావు,తదితరులు పాల్గొన్నారు.


**FORMAT C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPERS, TV)**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

Name and address of candidate : **JESU DASU SEELAM**

Name of Political Party: : **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent here)

Name of Election : **General Election-2024**

Name of Constituency : **15-Bapatla(SC)P/C**

I, Jesu Dasu Seelam (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl.No. | Name of Court | Case.No and Status of Case | Section(S) of Acts Concerned and Brief description of offences(s) | Name of Court & date(s) of Order(s) | Description of offences(s)&Punishment imposed |
|---|---|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | FIR NO:95/2024 Guntur Andhra Pradesh Tadepalli PS | 151 crPC | NOT APPLICABLE | NOT APPLICABLE |

Sd./- **JESU DASU SEELAM**

15-BAPATLA(SC)P/C ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

# సార్వత్రిక సమరం

హెన్రీ డ్యూ నాంట్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెసి

## రెడ్‌క్రాస్ సేవలు వెలకట్టలేనివి..

**ప్రజాశక్తి - బాపట్ల**

ఆపదలో ఉన్నవారికి సత్వర సహాయం అందించడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు వెలకట్టలేనివని జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విశ్వ వ్యాప్తంగా మానవాళికి రెడ్ క్రాస్ అండగా నిలబడి మానవతకు మారు పేరుగా నిలిచిందన్ననారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ నారాయణ భట్టు, విపత్తు నిర్వహణ సభ్యులు రమణబాబు, సత్యనారాయణ రాజు, వేణు, శ్రీనివాసరెడ్డి, ఎండి సాదిక్, ఎన్‌జిఒ అధ్యక్షుడు పి నాగేశ్వరరావు, ట్రెజరీ సీనియర్ ఉద్యోగి పరిశుద్ధరావు, వ్యవసాయ కళాశాల ఉద్యోగి పానకాల రాయుడు, గోపీ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

## మేలు చేసిన వైసిపిని గెలిపించండి

**ప్రజాశక్తి - మార్కాపురం**

కుట్రల కూటమికి ఓటుతో బుద్ధి చెప్పాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని ప్రతి ఇంటికి మేలు చేసిన జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని వైసిపి నాయకులు కోరారు. పట్టణంలోని 8వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నమూనా బ్యాలెట్ వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మార్కాపురం ఎంఎల్‌ఎగా అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలని కోరారు. మునిసిపల్ కో-ఆప్షన్ మెంబర్ పటాన్ అమీరుల్లా ఖాన్, వార్డు అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, ముసలారెడ్డి, మున్నా భాయ్, గాయం కొండారెడ్డి, సయ్యద్ షైరబ్, షాదా, కబీర్, అజున్, మొగల్ గౌస్ బెగ్, పఠాన్ సుభాని, సత్తార్, మహబూబ్, దాదా తుఫాన్, అబిద్, సర్దార్ పాల్గొన్నారు.

వైసీపీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి తదితరులు

## అశోక్‌బాబును గెలిపించాలి

**ప్రజాశక్తి - వేమూరు**

వైసిపి అభ్యర్థి వరకుటి అశోక్ బాబును గెలిపించాలని జడ్పిటిసి గాజుల హేమలత కోరారు. మండలంలోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముందుకు కొనసాగడానికి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని సిఎంగా గెలిపించుకోవాలని కోరారు. నిబద్ధత, నిజాయితీ కలిగిన అశోక్ బాబును గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా అశోక్‌బాబును, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్, గాజుల మోహన్, ఎంపీపీ ఎల్లమాటి మోహన్ పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో కానరాని అభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు**

**ప్రజాశక్తి - పర్చూరు**

వైసిపి పాలనలో గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చెసిన దాఖలాలు లేవని ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. మండలంలోని ఉప్పుటూరు, పర్చూరు నెహ్రూ కాలనీ, లక్ష్మీపురం, నూతలపాడు, చెరుకూరులో బుధవారం ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో వివరించారు. గడిచిన ఐదేళ్లలో వైసిపి కక్షపూరితంగా వ్యవహరించిందని అన్నారు. 2014 - 19 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వంలో ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా ప్రకటించి పోలవరాన్ని పరుగులు పెట్టించి పట్టిసీమ ద్వారా డెల్టాకి నీరు ఇచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టించినట్లు చెప్పారు. ఆ తర్వాత అధికారానికి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టారని అన్నారు. ప్రజావేదిక కూల్చడం నుంచి విధ్వంస పాలన మొదలుపెట్టారని అన్నారు. మద్య పాన నిషేదం హామీ ఇచ్చి అధికారానికి వచ్చాక సొంత బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దొరికే

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు

మద్యం బ్రాండ్లు దేశంలో ఎక్కడా దొరకవని అన్నారు. సాగరు బ్యారేజ్ దగ్గర నుంచి సాగరు కాలువ చివరి ఆయకట్టు భూములకు నీరు ఇచ్చే కాలువలను రూ.1300కోట్లతో టిడిపి అభివృద్ధి చేసి రైతులకు సకాలంలో సాగు నీరందించి ఆదుకున్నట్లు చెప్పారు. పర్చూరు, కారంచేడు వాగు అభివృద్ధి పేరిట మట్టిని అమ్మేసుకొని కట్టలు బలహీనం చేయడంతో గత తుఫాను వల్ల నీటి ప్రవాహనికి కట్టలు కొట్టుకుపోయి పొలాలన్నీ దెబ్బతిన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. పోలవరం ఆలస్యం అవుతుందని గ్రహించిన చంద్రబాబు రైతులని ఆదుకునే సదుద్దేశంతో పట్టిసీమ కట్టించి దాని ద్వారా కృష్ణా డెల్టాకి నీటిని తెచ్చి కోమమూరు కాలువ రైతాంగానికి నీళు ఇచ్చి ఆదుకున్నారని అన్నారు. చంద్రబాబు కట్టించారన్న కక్షతో పట్టిసీమను జగన్ ప్రభుత్వం మూసివేసిందని అన్నారు. తాము అధికారానికి వచ్చిన వెంటనే పెన్షన్ రూ.4వేలకు పెంచుతామని అన్నారు. బీసీలకు 50ఏళ్లకే పింఛన్లు అందిస్తామన్నారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం వలె బీసీలకు ఒక రక్షణ చట్టం తీసుకొస్తామని అన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతులకు ఏడాదకి రూ.20వేలతోపాటు సబ్సిడీతో కూడిన ఎరువులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. ప్రజల ఆస్తులు కొట్టగొట్టేందుకు జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని అన్నారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

## ఇండియా వేదికను గెలిపించాలి : సిపిఎం

**ప్రజాశక్తి - రేపల్లె**

పుస్తకం ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దారుణంగా మోసం చేయడంపై ప్రచురించిన నయవంచన అనే పుస్తకం బుధవారం ఆవిష్కరించారు. ప్రజలపై పన్నుల బారాలు తగ్గాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని, కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాస రావుకు ఓట్లు వేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. కేంద్రలో బిజెపి ప్రజలను నోట్లురద్దు, జిఎస్టి పేరుతో మోసం చేసిందని అన్నారు. మత విద్వే షాలను రెచ్చగొట్టి ఓట్లు పొందాలని కుట్రలు చేస్తుందని అన్నారు. ఉపాధి కల్పించకుండా ఉన్న ఉద్యోగాలు ఉడగొడుతుందని అన్నారు. గడిచిన పదేళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి, వైసిపి కూడా ప్రవేటీకరణ విధానాలతో ప్రజలను మోసం చేశాయని అన్నారు. ఈనేపథ్యంలో బిజెపిని, బిజెపికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన, వైసిపిని ఓడించాలని కోరారు. ప్రత్యేక హెూదా సుపరిపాలన కోసం ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు, బాపట్ల ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కిషోర్, కె ఆశీర్వాదం, బి ఆగస్టీన్, గాలి దానియేలు పాల్గొన్నారు.

## టిడిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్**

**ప్రజాశక్తి - రేపల్లె**

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్

ఎంఎల్‌ఎ అనగాని సత్య ప్రసాద్‌కు గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల నేపథ్యంలో రుద్రవరం, పెనుమూడి, చాట్రాగడ్డ, మైనేని వారిపాలెం, బొబ్బర్లంక, చోడాయి పాలెం, పిరాట్లంక గ్రామాల్ల బుధవారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. తమ పల్లెలు మెచ్చిన నాయకుడు అనగాని అంటూ నినాదాలు ఏశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ టిడిపితోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. టిడిపి కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందని అన్నారు. సైకో పాలనలో రాష్ట్రం 30ఏళ్ల వెనక్కి వెళ్ళదని చెప్పారు. సిఎంగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళలు, యువకులు, రైతులు, నిరుద్యోగులకు ఎంతో ఉపయుక్తమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వివరించి కరపత్రాలు అందజేశారు. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు అందిస్తామని అన్నారు. మహిళలకు నెలకి రూ.1500, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకి రూ.3వేల భృతి, ఎంత మంది బిడ్డలుంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని అన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం, వాలంటర్లకు రూ.10వేల గౌరవ వేతనం, భూహక్కు చట్టం రద్దు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని అన్నారు. చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200 ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. బీసీలకు 50ఏళ్ళకే పెన్షన్ ఇస్తామని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకో పాలనను తరిమికొట్టాలని కోరారు. టిడిపి అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, కమతం శివ సుబ్రహ్మణ్యాం, జనసేన నాయకులు కమతం సాంబశివరావు, రాజా, కనగాల వెంకటేశ్వరరావు, వీరమాచనేని కృష్ణారావు, కోలా వీర్రాజు, కోలా సుధాకరరావు, గొడుగు రాధా కృష్ణ, వెనిగళ్ళ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన గుండ్రెడ్డి శివ

**ప్రజాశక్తి - బాపట్ల**

వర్మ సమక్షంలో టిడిపిలో చేరిన గుండ్రెడ్డి శివ

వ్యాపార వేత్త, స్వచ్ఛంద సేవా ప్రదాత, సర్పంచుల సంఘం కర్లపాలెం మండల మాజీ అధ్యక్షులు, యాజలి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచి గుండ్రెడ్డి శివ టిడిపిలో చేరారు. టిడిపి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో పసుపు కండువా కప్పుకున్నారు. మొన్నటి వరకు ఎంఎల్‌ఎ కోన రఘుపతికి సన్నిహితునిగా ఉన్న శివ అకస్మాత్తుగా టిడడిపిలో చేరడంపై పట్టణంలో చర్చ జరుగుతోంది. వైసిపి వీడి బయటకు వచ్చేది లేదని తేల్చి చెప్పిన రెండు రోజుల్లోనే మనసు మార్చుకుని టిడిపిలో చేరడం పట్ల వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కోన రఘుపతికి ఆయనకు మధ్య పార్టీ మారేంత పరిస్థితులకు దారితీసిన కారణాలపై వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా ఆయన అందు బాటులో లేరు. నరేంద్రవర్మకు సంఘీభావం తెలిపేందుకు నేడు పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. కార్యక్రమంలో కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాలరెడ్డి, ముప్పిరి రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

## బీసీలు అంతా జగనన్న వైపు

**ప్రజాశక్తి - మార్కాపురం**

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

బీసీలు అంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహన్‌రెడ్డి వెంట ఉన్నారని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఎంఎల్‌ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. పట్టణంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాలులో పలువురు బీసీ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగనన్న పాలనలో బీసీలకు సముచిత స్థానం ఇచ్చి అగ్రభాగన నిలబెట్టిన నేత జగనన్న అన్నారు. రానున్న ఎన్నికల్లో ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంఎల్‌ఎగా అన్నా రాంబాబును ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమానికి ఎపిఐఐసి ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం కార్యదర్శిగా పిన్నిక

**ప్రజాశక్తి - మార్కాపురం**

నియామక పత్ర అందజేస్తున్న కృష్ణయ్య

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పిన్నిక లక్ష్మి ప్రసాద్‌ను నియమిస్తూ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులు బుధవారం ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు బేబీ రాణి పాల్గొన్నారు.

# సార్వత్రిక సమరం

## టిడిపితోనే పేదల సంక్షేమం

### చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం.కొండయ్య

**ప్రజాశక్తి-చీరాల**

టిడిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని టిడిపి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం.కొండయ్య అన్నారు. మండల పరిధిలోని ఈపూరిపాలెంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్యకు ఈపూరిపాలెం వాసులు ఘన స్వాగతం పలికారు. తొలుత ఈపూరుపాలెంలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి హైస్కూల్ వరకూ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ పథకాలతో ప్రజలు ఎంతో మేలు కలుగుతుందన్నారు. బీసీ డిక్లరేషన్ ద్వారా అందే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చీరాల ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎం. కొండయ్య

## వైసిపికి ఓటు అడిగే హక్కులేదు : స్వామి

**ప్రజాశక్తి-కొండపి**

వైసిపికి ఓటు అడిగే హక్కు లేదని టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మండల పరిధిలోని తాటాకుల పాలెం, చిన్న కండ్లగుంట, పెదకలగుంట్ల, జాల్ల పాలెం, కోయవారిపాలెం, పెట్లూరు, చవటపాలెం, పోలిరెడ్డిపాలెం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. సంపూర్ణ మద్యపానం నిషేధం అమలు చేశాకే ఓట్లు అడుగుతామని చెప్పి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల మధ్యకు వస్తున్నారని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు సర్పంచి ఆరితోటి ఝాన్సీరాణి, ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి నాయకులు బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, వసంతరావు, బాబూరావు, వేముల మల్లిఖార్జునరావు, తుళ్లూరి బాల చెన్నయ్య, పులిచర్ల రవి, పోలిరెడ్డిపాలెం రవి, పెదకండ్లగుంట మాజీ సర్పంచి తానికొండ వెంకటేశ్వర్లు, కల్లూరి మల్లికార్జునరావు,కోటయ్య, బి.ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి



టిడిపిలో చేరిన వారితో విజయకుమార్

## టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి-చీమకుర్తి**

మండల పరిధిలోని చీమలమర్రి గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ సుగుణరావు, మాగులూరి జయరావు, యోహాన్, అత్యాల రామయ్య, వెలుగొండయ్య, ఏలీయా, అజయ్, ఫిలిఫ్, నితిన్ తదిరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్యాల యేసేబు,పొన్నపల్లి శ్రీను, విజయ్‌బాబు, తాతపూడి కొండయ్య, అబ్రహం, కర్ణ ప్రసాదు, లింగయ్య,, దేవసహాయం పాల్గొన్నారు.

**మద్దిపాడు :** మండల పరిధిలోనిఘడియపూడి కాలనీకి చెందిన పలువురు టిడిపిలో చేరారు. టిడిపి మండల అధ్యక్షుడు మండల జయంత్ బాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అన్నమనేని సుబ్బారావు, చింతల వెంకటరావు, చింతల సాయికిరణ్, మండవ గోపీచంద్, దేవ భక్తుని ప్రసాదరావు,మొనపాటి రామకష్ణ,రవి, మందపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**సిఎస్‌పురం :** మండలం పరిధిలోని నల్లమడుగుల ఎస్‌టికాలనీకి పలువురు గుర్రం వెంకటేశ్వర్లు, శ్రీరాం శ్రీనువాసులు, షేక్ అబ్దుల్లా, డాక్టర్ అక్బర్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోమ్మనబోయిన వెంగయ్య, విశ్రాంత సబ్‌కలెక్టర్, టిడిపి నాయకుడు పిడుగు బాబూరావు, నాయకులు ఎన్‌సి.మాలకొండయ్య, వాకా సత్యనారాయణ, లాయర్ శ్రీను, పాములపాటి నరసయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షుడు జానపాటి రాజా, మాజీ ఎంపిటిసి జనార్ధన్, అక్బర్, కొండయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు

ఉగ్రకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

## కాపుల సంక్షేమానికి కృషి : ఉగ్ర

**ప్రజాశక్తి -కనిగిరి**

కాపుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామని టిడిపి కూటమి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కాపునాడు నియోజక వర్గ అధ్యక్షుడు డాక్టర్ రామయ్యనాయుడు అధ్యక్షతన కాపునాడు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తనను ఆదరిస్తే కాపుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా కనిగిని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు మాట్లాడుతూ కాపులందరూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అండగా నిలబడి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఉగ్ర గెలుపుతోనే కనిగిరి నియోజకవ వర్గ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబూరావు, జనసేన కనిగిరి నియోజకవర్గ నాయకుడు వరికూటి నాగరాజు, కాపు నేతలు వాకా సత్యనారాయణ, మద్దిశెట్టి రవీంద్ర, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపితోనే గ్రామాల అభివృద్ధి : లాకా

**ప్రజాశక్తి -సిఎస్ పురంరూరల్**

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అఖిల భారత బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు లాకా వెంగలరావు యాదవ్ తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు జగన్మోహన్‌రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి ని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పేరు చెపితే గుర్తు వచ్చే పథకం ఒక్కటీ లేదన్నారు. జగన్ పేరు చెపితే నవతర్నాలు పథకాలు గుర్తుకొస్తాయన్నారు.. సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను, వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కెబిఆర్ కళాశాలల కరెస్పాండంట్ కదిరి పార్థసారధి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైఎస్‌ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, బైరెడ్డి తిరుపతి రెడ్డి, పులిమి ఆదినారాయణ, మన్నెపల్లి పెద్దన్న, మునగల వెంకటనారాయణ రెడ్డి, ఇండ్ల బాలయ్య, తోట అశోక్, ఎస్ వాసు, రఫీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లాకా వెంగలరావు యాదవ్

## దద్దాలకు మద్దతుగా ప్రచారం

**ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్**

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు మద్దతుగా ఆయన సోదరీమణులు వరలక్ష్మి, పుష్ప, శ్రీదేవి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి మండల పరిధిలోని డీజీపేట, ఎస్‌సి కాలనీ, బొంతవారిపల్లి, దర్శిగుంట్ల, ఓబ్బిరెడ్డిపల్లి, బోడావుల దిన్నె తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో దద్దాల వరలక్ష్మి, పుష్ప, వర కుమారి, పుల్లమ్మ, శ్రీదేవి, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతి రెడ్డి, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, ఎరేగలగడ్డ భాగ్యలక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్ వాడా లక్ష్మిరెడ్డి, సర్పంచి ఊటుకూరి సుదర్శనం, ఉప సర్పంచి రసింహులు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి -మద్దిపాడు**

చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని దొడ్డవరప్పాడు, కోలచనకోట గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లోని అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళు లర్పించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ సంక్షేమ పథకాలు కొనసాగాంటే జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యేగా తనను, వైసిపి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ నారా విజయలక్ష్మి, జడ్‌పిటిసి తేళ్ల పుల్లారావు, సర్పంచి డొక్కా మరియమ్మ సిద్దయ్య, మాజీ సర్పంచి డొక్కా సింగయ్య, మాజీ ఎంపిటిసి బుర్ల సుబ్బారావు, సచివాలయ కన్వీనర్ రాయపాటి విల్సన్, ఎస్‌సి నాయకులు గంధం హరిబాబు, ఎస్‌సి విభాగం మహిళా నాయకురాలు జగన్నాథం మస్తానమ్మ , దొడ్డవరపాడు సర్పంచి బెజవాడ రామమూర్తి, వైసిపి నాయకులు చుండూరి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానిస్తున్న సర్పంచి మరియమ్మ

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

### ఇండియా వేదిక కొండపి అభ్యర్థి సుధాకరరావు

**ప్రజాశక్తి-కొండపి**

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని ఇండియా వేదిక కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు తెలిపారు. రాష్ట్ర ,దేశ భవిష్యత్తు కోసం ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పలు గ్రామాలలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సుధకరావు మాట్లాడుతూ తనను గెలిపిస్తే తాగునీటి సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేగా తనను, ఇండియా వేదిక ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుదాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పిసిపల్లి :** ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బారెడ్డిని గెలిపించాని సిపిఎం కనిగిరి డివిజన్ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం మండల సభ్యులు, సానుభూతిపరుల సమావేశం దమ్ము వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసి, మతాన్ని రెచ్చగొట్టిన బిజెపితో కలిసిన జనసేనా, టిడిపి, వైసిపిని ఓడించాలన్నారు. ఈ సమావేశంలో బి.స్టీఫెన్, డి.యాకోబ్, యేసుదాసు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సుధాకర్ రావు

**FORMAT C-1**
**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the Judgment Dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **VIJAY KUMAR B N (BOMMAJI NIRAN JAN VIJAY KUMAR)**

Name of the Political Party : **TELUGUDESAM**

(Independent candidates should write "Independent" here)

Name of the Election : **ASSEMBLY**

Name of the Constituency : **107-SANTHANUTHALAPADU (SC)**

I, VIJAY KUMAR BN (BOMMAJI NIRANJAN VIJAY KUMAR) (Name ofcandidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl.No. | Name of the Court | Case.No.& dated | Status of Case(S) | Section(s) of Acts concerned and brief description off offence(s) |
|---|---|---|---|---|
| 1. | Hon'ble Judicial First Class Magistrate Court, Addanki. | CC. No.-NIL- Crime No. 220/2023 of Martur Police Station. Dt. 19.09.2023 | Under Investigation | Sections 143, 188, 341 r/w 149 IPC On 19.09.2023 at 11.10 hrs at TDP Party Camp Office at Isukadarsi Village of Martur Mandal, Bapatla District, there is case of unlawful assembly and disobedience of the orders of section 30 Police Act and gathering the people to commit an offence of common object of breaching of piece, law and order and causing obstructions and wrongfully restraining the people by conducting the rally and procession with the vehicles on the road |
| 2. | Hon'ble Special Excise Court, Ongole | CC.NO.-NIL- , Crime 260/2023 of Chimakurthy Police Station Dt. 16.09.2023 | Under Investigation | 188, 341, 143, r/w 149 IPC. On 16.09.2023 at 19:00 hrs on Chimakurthy Bus Stand center to Chimakurthy Town alleging that myself and some others, taking out the procession Candle Rally without taking any permission and there by violated the rules by way of stopping the vehicles on the road. |
| 3. | Hon'ble III'd Addl Judicial First Class Magistrate Court, Ongole. | CC. No.-NIL- Crime 864/2021 of Ongole Taluka, Police Station. Dt.11.11.2021 | Under Investigation | 143, 341, 269, 270, 188 r/w 34 IPC 32 PA-1861. On 11.11.2021 at 21:15 hrs at Throvagunta Village, Ongole Mandal alleging that myself and others gathered around two thousand people and caused obstruction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID-19 Disease And Fur ther Violated AP Police Act Rules. |
| 4. | Hon'ble IIId Addl. Judicial First Class Magistrate Court, Ongole. | CC. No.-NIL- Crime 863/2021 of Ongole Taluka, Police Station. Dt.11.11.2021 | Under Investigation | 143, 341, 269, 270, 188 r/w 34 IPC 32 PA-1861. On 11.11.2021 at 20:15 hrs at Maddiralapadu Village N.G. Padu Mandal alleging that myself and others gathered around two thousand people and caused obstruction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID-19 Disease\ and further violated AP Police Act Rules. |
| 5. | Hon'ble Special. Excise Court, Ongole | CC. No.-NIL- Crime 224/2021 of NG Padu Police Station. Dt. 10.11.2021 | Charge Sheet filed on 13.01.2024 | 341, 269, 270, 290, r/w 149 IPC, 32 PA-1861. On 10.11.2021 at 15:30hrs near Ommevaram cross road alleging that myself and others violated the Model code of conduct and negligently to spread infection of disease and stopped the traffic and conducted a meeting and violating the conditions of any license granted by the Concerned authorities |

# అనారోగ్యంతో ఉపాధి కూలీ మృతి

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

ఉపాధి పనులు చేస్తూ అనారోగ్యానికి గురి కావడంతో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీలో చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పాలక గ్రామానికి చెందిన నర్రా సుజాత(53) బుధవారం ఉపాధి పనులకు వెళ్లింది. పని చేస్తున్న సమయంలో తనను అలసటగా ఉందని, వైద్యశాలకు తీసుకెళ్లాలని తోటి కూలీలకు తెలిపింది. అక్కడే కుప్పకూలి పడిపోయింది. తోటి కూలీలు వచ్చి పరిశీలించడగా అప్పటికే సుజాత మృతిచెంది ఉంది. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎపిఒ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు సుజాత మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఉపాధి కూలీ మృతిచెందంతో ఎంతో బాధాకరని ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సి సాయం అందేలా కృషి చేస్తామని ఎంపిడిఒ తెలిపారు.

మృతిచెందిన సుజాత

# టిడిపితోనే యువతకు ఉపాధి : గొట్టిపాటి

**ప్రజాశక్తి-దర్శి**

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వస్తాయని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని మారెడ్డిపల్లి, చందలూరు, బట్టువారిపల్లి, పులిమివారిపల్లి, చందలూరు ఎస్‌సి కాలనీ, లింగన్నపాలెం, తుమ్మెదలపాడు, బసిరెడ్డిపల్లి, బండి వెలిగండ్ల, ఎర్రఓబినపల్లి, లంకోయినపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఐ, టిడిపి నాయకులు దాసరి రమేష్ ఆధ్వర్యంలో గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐ టిడిపి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదులో ఐటి రంగానికి ప్రోత్సహించినట్లు తెలిపారు.ఫైబర్ టవర్ నిర్మించినట్లు తెలిపారు. దీంతో ఐటిరంగంలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం అవకాశాలు రావాలన్నా, యువత ప్రపంచ దేశాలలో రాణించాలన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒక్క కంపెనీ కూడా రాలేదన్నారు. యువత రోడ్డును పడ్డారని విమర్శించారు. గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కారం కావాలన్నా, రోడ్లు, సైడ్ కాలువలు, పేదలకు ఇల్లు గ్రామాల అభివద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, నాయకులు అందం సత్యనారాయణ, యల్లయ్య, నాగిరెడ్డి, చింత వెంకటేశ్వర్‌రెడ్డి, గురవయ్య, నెహేమియా, మార్కు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

**టిడిపిలో చేరిక**

కురిచేడు మండలం కాశీపురానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. గొట్టిపాటి లక్ష్మీ భర్త కడియాల లలిత సాగర్ వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of the Court & date(s) of order (s) | Description of offences (s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | NIL | NIL | NIL |

**Sd./- VIJAY KUMAR BN**

**MLA'contesting Candidate, TDP, 107 - Santhanuthalapadu (SC) AC-AP, Elections-2024**

# వెంకటేష్‌ను గెలిపించాలి: కరణం

ప్రచారం నిర్వహిస్తున్న కరణం బలరాం

**ప్రజాశక్తి-చీరాల**

జరగనున్న ఎన్నికల్లో వైసీపీ చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు అందరూ ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. స్థానిక ముంతావారి సెంటర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ఆయన మాట్లాడారు. పోలింగ్ బూత్‌లో ఈవీఎం మిషన్లో వైసీపీకి ఏ విధంగా ఓటు వేయాలో వారికి అవగాహన కల్పించారు. ఈ ఎన్నికలలో వెంకటేష్ ను ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులను కలిసి ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఆర్ అండ్ పీఎం హై స్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిసి వెంకటేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సహకారంతో గత ఐదు ఏళ్లలో చీరాల నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా హైస్కూల్లో పార్కు డెవలప్మెంట్ మరియు మహిళల కోసం ప్రత్యేకమైన వ్యాయామశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభివృద్ధిని కొనసాగించాలన్నా, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్నా ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి ఉండాలని ఆయన అన్నారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ను, బాపట్ల పార్లమెంటు అభ్యర్థిగా నందిగం సురేష్ గెలిపించాలని ఆయన వాకర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు కోండ్రు బాబ్జి, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు మాధవరావు, కాసాని రాము, కోడూరి ప్రసాద్‌రెడ్డి, గోలి గిరిధర్, గోలి గంగాధర్, వల్లెపు శ్రీనివాసరావు తదితర నాయకులు, వాకర్స్, యువకులు ఉన్నారు.

# వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం: ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనూరాధ

**ప్రజాశక్తి-చీరాల:** వైసీపి ప్రభుత్వంతో రాష్ట్రం ప్రజలు విసిగిపోయి ఎన్నికల్లో తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని, ఓటమిపాలైన తర్వాత జగన్, అవినాష్‌రెడ్డి, భారతిరెడ్డి దేశం వదిలి పారిపోతా రని సొంత చెల్లి షర్మిలారెడ్డి చెబుతున్నారని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేల పట్ల వారి కుటుంబ సభ్యులే అసహనంతో ఉన్నారని అన్నారు. వైసిపికి ఓటు వెయ్యొద్దని జగన్ సొంత చెల్లెళ్లు షర్మిల, సునీతలు బహిరంగంగానే చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ తరపున ఎన్నికల్లో ప్రచారం చేయాల్సి వచ్చిందని కన్న తల్లి విజయమ్మ సైతం అమెరికాకు వెళ్లాల్సి వచ్చింది అన్నారు. చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీసీ కెమెరాలు ప్రాజెక్టును కూడా తాకట్టుపెట్టి రూ.532 కోట్లు తీసుకున్నాడని, ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముంటుంది అని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులను దోచుకునేందుకు జగన్ మరో ఎత్తుగడ వేశాడన్నారు. చీరాల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: సిఐ

**ప్రజాశక్తి-చీరాల:** ప్రజల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రెండో పట్టణ సీఐ సోమశేఖర్ అన్నారు. శనివారం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ ఉత్తర్వులు ప్రకారం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సిఐ జి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ మురళి, సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.

ప్రచారం నిర్వహిస్తున్న ముత్తుముల దివ్యేష్‌రెడ్డి

# తండ్రి గెలుపుకోసం తనయుడి ప్రచారం

**ప్రజాశక్తి-కొమరోలు**

మండలంలోని తాటిచర్ల గ్రామంలో గిద్దలూరు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి, కొమరోలు మండల అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్ బుధవారం ఉదయం తాటిచర్ల గ్రామంలో ఇంటింటికీ తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**FORMAT -C-1**

**(FOR POLITICAL PARTIES TO PUBLISH IN THE NEWSPAPERS, SOCIAL MEDIA PLATFORMS & WEBSITE OF THE PARTY)**

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedent could not be selected as candidates

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011.

Name and Address of Candidate : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Political Party : **ASSEMBLY ELECTIONS 2024**

Name of State/UT : **ANDHRA PRADESH**

1.Name of the Constituency: **102-YERRAGONDAPALEM (SC)**

Name of the Candidate : **SMT. AJITHA RAO BUDHALA**

| Sl.No | | | |
|---|---|---|---|
| 1 | **Criminal antededents** | | |
| | a. | Nature of the offences | 1.CC/230/2018 before Addl. Judicial First-Class Magistrate, Markapur.<br>2.Criminal RC/37/2023-Challenging ssue of summons of the lower court as A4 vide Criminal RC/37/2023 has been filed before Hon'ble Andhra Pradesh High Court and the same is pending before the Hon'ble Court. |
| | b. | Case no. | FIR No. 130/2017 u/S.509, 323 and 506 t/w 34 IPC, P.S Yerragondapalem, Andhra Pradesh |
| | c. | Name of the Court | 1.CC/230/2018 before Addl. Judicial First-Class Magistrate, Markapur.<br>2.Criminal RC/37/2023-Challenging issue of summons of the lower court as A4 vide Criminal RC/37/2023 has been filed before Hon'ble Andhra Pradesh High Court and the same is pending before the Hon'ble Court. |
| | d. | Whether charges have been Framed or not (Yes/No) | No |

Sd./- **SMT. AJITHA RAO BUDHALA**

102-YERRAGONDAPALEM (SC) ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

**FORMAT C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India &Anr.)

Name and Address of Candidate : **ANNA VENKATA RAMBABU**
**10-104-12A, JAWAHAR NAGAR COLONY,**
MARKAPUR-523316, ANDHRA PRADESH

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**

Name of the Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of the Constituency : **111-MARKAPURAM ASSEMBLY CONSTITUENCY**

I, ANNA VENKATA RAMBABU, a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl.No. | Name of the Court | Case.No.& dated | Status of Case(S) | Section(s) of Acts concerned and brief description off offence(s) |
|---|---|---|---|---|
| 1. | 1st A.J.M.F.C COURT. MARKAPUR | Cr.No.99/2024 DT:17.04.2024 | UNDER INVESTI GATION | 171(F),171(H) OF IPC, 155(2) CrPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT ALLEGED IN ISSUING PETROL COUPONS TO BIKES |
| 2. | 1st A.J.M.F.C COURT. MARKAPUR | Cr.No.87/2024 DT:04.04.2024 | UNDER INVESTI GATION | 171(F) IPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT IN SUPPLYING OF FOOD FOR PUBLIC IN MEETING |
| 3. | 1st A.J.M.F.C COURT. MARKAPUR | Cr.No.71/2024 DT:22.03.2024 | UNDER INVESTI GATION | 171(F) OF IPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT IN PARTICIPATING SLAB WORK INAUGURATION |

**(2) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of the Court & date(s) of order (s) | Description of offences (s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| NIL AND HENCE NOT APPLICABLE | | | |

Sd./- **ANNA VENKATA RAMBABU**

MLA CONTESTING CANDIDATE, MARKAPURAM

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

## వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండకు చెందిన ఆటో యూనియన్ నాయకుడు ఎస్కె.గౌస్ ఆధ్వర్యంలో 25 కుటుంబాల వారు బుధవారం టిడిపిలో చేరారు. రాష్ట్ర పురపాలక పట్టణ అభివద్ధిశాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పకిరుద్దీన్, ఎస్కె.షరీఫ్, ఎస్కె.సుభాని, ఎస్కె.కాలేషా, అక్బర్ ఆలీ, కె.చిన్న, ఎస్కె.హుస్సేన్, పెంచల బాబు, ఎ.సురేష్, ఎస్కె.హుస్సేన్, ఎస్కె.వ ఎస్తాభాష, ఎస్కె.సుల్తాన్ వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పిచ్చయ్యయాదవ్, సామంతుల రవికుమార్‌రెడ్డి, మసనం వెంకటరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాశక్తి-మద్దిపాడు**

బీరాయి క్రిస్టియన్ చర్చి, అంబేద్కర్ నగర్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మద్దిపాడు బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి దష్ట్యా చలివేంద్రం ఏర్పాటు వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, కాకుమాను రామాంజనేయులు చంద్రశేఖర్, ఆచారి, శశి , యువకులు పాల్గొన్నారు.

# వైసిపికి ఓట్లు వేస్తే మరిన్ని ఇబ్బందులు

**- కూటమి అభ్యర్థులు**

**మాగుంట, దామచర్ల జనార్ధనరావు**

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను వైసిపి నాశనం చేసిందని, వైసిపికి ఓట్లు వేస్తే మరిన్ని ఇబ్బందులు తప్పవని, టిడిపి కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు తెలిపారు. కొత్తపట్నం మండల పరిధిలోని మడనూరు, ఈతముక్కల, రాజుపాలెం, వజ్జిరెడ్డిపాలెం, గమ్మళ్లపాలెం, పల్లెపాలెం, కొత్తపట్నం అల్లూరు గ్రామాలో బుధవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. తమను గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్, బొద్దులూరు ఆంజనేయులు, నాయకులు మంత్రి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు మలగా రమేష్, చిట్టెం ప్రసాద్, టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**4వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం**

సార్వత్రిక ఎన్నికలలో టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాగుంట, దామచర్ల కుటుంబ సభ్యులు ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 4వ డివిజన్‌లో బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ద్వారానే సాధ్యమన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు సహనా రెడ్డి, సురేఖ రెడ్డి, చెల్లెళ్లు హితా రెడ్డి, మేనకోడలు ప్రణతి, మనవరాలు జాహ్నవి, క్షత్రియ పాల్గొన్నారు. అదేవిధంగా దామచర్ల జనార్ధనరావు అక్క మాధవి, కుమార్తె అనిషా లక్ష్మి, మరదలు డాక్టర్ హిమ బిందు, కోడలు హారిక , వారి కుటుంబ సభ్యులు, ఆత్మకూరి బ్రహ్మయ్య సాయి రామ్ తెలుగుదేశం, జనసేన, బిజెపి డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్‌రావు

## టిడిపిలో చేరిక

**శింగరాయకొండ** : టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. మాజీ ఎంపిపి యన్నాబత్తిన మురళి ఆధ్వర్యంలో అర్రిబోయిన ఆదినారాయణ , వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు , చిమటా హరి అర్రిబోయిన కిరణ్, ఆళ్ల రవీంద్ర, సుధాకర్, ఎస్కె. రసూల్ వల్లపు శేషమ్మ,సంధ్య , సుల్తాన్ బాషా, రత్నమ్మ, విజయలక్ష్మి తదితరులు టిడిపిలో చేరారు. అదేవిధంగా టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సమక్షంలో పాత శింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ శింగరాయకొండ మాజీ సర్పంచి పామర్తి మాధవరావు టిడిపిలో చేరారు. అదేవిధంగా విజయ్ కుమార్, ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, చీదెల రమేష్, చిలకపాటి జనార్ధన్, మునగాల వెంకటేశ్వర్లు, అనీల్, సన్నిబోయిన సాయి పరమేశ్వరరావు, మద్దసాని బ్రహ్మయ్య తదితరులు టిడిపిలో చేరారు.

టిడిపిలో చేరిన వారితో మాగుంట

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

పాలిటెక్నిక్ ఫలితాల్లో ప్రభత్వ పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా 248వ ర్యాంక్ సాధించింది. నాగులుప్పలపాడు మండలం మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కందుకూరి సుమశ్రీ 10వ తరగతి చదివింది. పదోతరగతి ఫలితాల్లో 587మార్కులు సాధించింది. ఆర్థిక స్థోమత లేని కారణంగా కోచింగ్ తీసుకోలేదు. ఇంటి వద్దే

చదువుకొని పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి ఉత్తమ ర్యాంకు సాధించింది. తమ విద్యార్థి మంచి ర్యాంకు సాధించడం తమకెంతో గర్వకారణంగా ఉందని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శివరామ ప్రసాద్ తెలిపారు. ఉత్తమ ర్యాంకును సాధించిన సుమశ్రీని ఆమె తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తెలిపారు.

# ఆదరిస్తే... అండగా ఉంటా : బూచేపల్లి

**ప్రజాశక్తి-దర్శి**

తనను ఆదరిస్తే ప్రజలకు అండగా ఉంటానని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపలి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఎదురువారి బజారు, సందుదు వారి పాలెంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినితో కలిసి శివప్రసాద్‌రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మీ విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకూ తిరిగి ఎన్నికల ప్రచార కరపత్రాలు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గ్రామాలు అభివద్ధి చెందాలంటే వైసిపి అధికారంలోకి రావాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. తాను, తన కుటుంబం 20 సంవత్సరాలుగా పదవి ఉన్నా లేకపోయినా ప్రజలు అందుబాటులో ఉంటూ వారికి సేవలందించామన్నారు. తనను గెలిస్తే నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేస్తాననిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, జెసిఎస్ టౌన్ కన్వీనర్ కోటిరెడ్డి, నాయకులు కర్ణ రమణారెడ్డి, ఎదురు చంద్రశేఖర్‌రెడ్డి, కోటిరెడ్డి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

**వైసిపిలో చేరిక**

దొనకొండ మండలం దేసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# పేదలు బాగుంటే చంద్రబాబుకు కడుపుమంట

**- అందుకే పథకాలు అడ్డుకున్నారు**

**- మంత్రి ఆదిమూలపు సురేష్**

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

పేదలు సంతోషంగా ఉండటం చంద్రబాబు నాయుడుకు ఇష్టం ఉండదని, పేదల సంక్షేమంటే చంద్రబాబుకు కడుపు మంట అని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజక అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పేదల ఫలాలను అడ్డుకున్న టిడిపి నాయకుల తీరుపై మంత్రి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు వాలంటీర్లను అవహేళన చేసి మాట్లాడినట్లు ఆయన పేర్కొన్నారు. అదే వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటి వద్ద పింఛన్లను అందకుండా చేసి



వాళ్లను ఇబ్బంది పెట్టారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే పింఛను అందుకోవాల్సిన లబ్ధిదారులు చంద్రబాబు అండ్ కో చేసిన నిర్వాకంతో రెండు నెలలుగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. మళ్లీ ఇప్పుడు సంక్షేమ పథకాలు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరకూడదని పేదలపై కక్ష కట్టిన చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి పథకాల డబ్బులు లబ్ధిదారులకు అందకుండా చేసినట్లు తెలిపారు. పేదల ఉసురు తప్పకుండా టిడిపికి తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందకూడదని, సరైన ఇల్లు ఉండకూడదని, ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని అన్ని రకాలుగా టిడిపి ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. అమరావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాలను కూడా ఇవ్వకుండా అడ్డుకున్న సంగతి గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి పేదలు బుద్ధి చెబుతారన్నారు. వైసిపిలోని తిరిగి అధికారంలోకి తీసుకురావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా : బిఎన్

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

అన్ని విషయాలలో ప్రజల మధ్యే ఉన్నానని, తనను ఆదరించి ఆశీర్వదించాలని టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయ్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని పేర్నమిట్టలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో ఎమ్మెల్యేగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. 2014లో తాను నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నప్పుడు మరికొంత అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మాజీ

ప్రచారం నిర్వహిస్తున్న విజయకుమార్

ఎమ్మెల్యే యామినీ బాల, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మాజీ ఉప సర్పంచిశ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.